# టీడీపీలోకి వలసలు

తిరుపతి,తిరుపతి రూరల్ మండలంలో వై.సీ.పీకి బీటలు వారుతున్నాయి. వైసిపి పార్టీని వీడుతున్న ముఖ్య నాయకులు సైకిల్ ఎక్కే ఉత్సాహంలో ఉన్నారు. ఈ వరుస క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి వరుసగా షాక్'లు ఇస్తున్నారు ఆ పార్టీ నేతలు.. ఆ పార్టీ విధివిధానాలు నచ్చక చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై నమ్మకంతో టీడీపీలోకి క్యూ కడుతున్నారు. టిడిపి ముఖ్య నాయకులు జేబీ శ్రీనివాస్ మార్గదర్శకంలో పలువురు ముఖ్య వైసీపీ నాయకులు టిడిపి సైకిల్ ఎక్కారు. ఈ కోవలో శుక్రవారం శ్రీనివాసపురం పంచాయతీ వైస్ సర్పంచ్ జే బి సునీల్ చౌదరి, వార్డ్ మెంబర్ మురళి, ఓటేరు పంచాయతీ వార్డ్ మెంబర్ మధు, రవి, పవన్ రెడ్డి, లోకేష్, దినేష్ , చంద్ర, సురేష్, చందు చౌదరు తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ మమ్మల్ని వైసీపీని వీడేలా చేశాయని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు.

RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386   85220 22029**

**Land Line No : 08517 224194**

కర్నూలు సంపుటి : 03 సంచిక : 362 శనివారం 13-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# చొరబాటుదార్లకు స్వాగతం..అల్లరి మూకలకు ఆశ్రయం : కాంగ్రెస్ తీరుపై భగ్గుమన్న మోదీ



రాజస్థాన్‌లోని బార్మర్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచార ర్యాలీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ చొరబాటుదార్లను స్వాగతించిందని, రాజస్థాన్‌లో రామనవమి ఊరేగింపుపై రాళ్లు విసిరిన అల్లరిమూకలకు ఆ పార్టీ ఆశ్రయం కల్పించిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లిం లీగ్ ముద్రతో ముందుకొచ్చిందని మండిపడ్డారు.దేశ విభజనకు కారణమైన ముస్లిం లీగ్ ముద్ర కాంగ్రెస్ మేనిఫెస్టోపై ఉందని ఆరోపించారు. ఇండియా కూటమిలో మరో పార్టీ భారత అణ్వాయుధాలను తాము ధ్వంసం చేస్తామని మేనిఫెస్టోలో ప్రమాదకర డిక్లరేషన్‌ను పొందుపరిచిందని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. మన పొరుగున రెండు దేశాలు అణ్వాయుధాలను సమీకరిస్తే మనం మాత్రం మన అణ్వాయుధాలను ధ్వంసం చేయాలా అని ప్రశ్నించారు. భారత్‌ను శక్తిహీనంగా తయారుచేయాలని కూటమి పార్టీలు కోరుకుంటున్నాయా అని ప్రధాని మోదీ నిలదీశారు. ఇక ఈ ర్యాలీలో రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లో మేనిఫెస్టోలో 45 శాతం హామీలను నెరవేర్చామని చెప్పారు. రాజస్థాన్‌లో నీటి సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల




**ఫస్టియర్‌లో 67 శాతం..సెకండ్‌లో 78 శాతం ఉత్తీర్ణత**
**84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానం**
**81శాతంతో గుంటూరు, 79శాతంతో ఎన్టీఆర్ జిల్లా**
**ఫెయిలయిన వారికి మేలోనే సప్లిమెంటరీ పరీక్షలు**
**అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్న బోర్డు కార్యదర్శి**

అమరావతి,ఏప్రిల్12 : ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయస్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. ఫస్టియర్ ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. సెకండియర్ ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా.?, సప్లిమెంటరీలో పాస్ అయ్యారా.? వంటివి మార్కుల జాబితాలో ఏమీ వివరాలు ఉండవని.. విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు. ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసు కోవచ్చు. పరీక్షలు పూర్తయిన 22 రోజుల్లోనే రికార్డుస్థాయిలో ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించడం విశేషం. ఫలితాల్లో ఎప్పటిలాగా కృష్ణా జిల్లా 84 శాతంతో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. గుంటూరు జిల్లా 81 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో, 79 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,559 సెంటర్లలో మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 2 నుంచి 20 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

## కర్నూలు జిల్లాలో టీడీపీ కూటమికి భారీ షాక్

పల్నాడు జిల్లా: మాటపై నిలబడే నాయకుని నాయకత్వంలో పని చేయడానికి వైఎస్సార్‌సీపీలో చేరేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్ద సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారు.కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని సీఎం జగన్ పార్టీలో చేర్చుకుంటున్నారు.ఈ క్రమంలో కర్నూలు జిల్లాలో టీడీపీ కూటమికి భారీ షాక్ తగిలింది. టీడీపీ, బీజేపీని వదిలి ఆ పార్టీల కీలక నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరారు.పల్నాడు జిల్లా ధూళిపాళ్ల నైట్ స్టే పాయింట్ వద్ద ఆలూరు నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి. తెలుగుదేశం పార్టీ కీలక నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి, బీజేపీకి చెందిన మాజీ మేయర్, ఆలూరు నియోజకవర్గ నేత కురువ శశికళ, ఆంధ్రప్రదేశ్ కురవ సంఘం గౌరవ అధ్యక్షుడు కృష్ణమోహన్, తదితరులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సీఎం జగన్ ఆహ్వానించారు.

# వైసిపిలో నివురుగప్పిన అసమ్మతి



**మార్పులకు అవకాశం లేదంటున్న సజ్జల**

అమరావతి,ఏప్రిల్12(ఆర్ఎన్ఎ): టిక్కెట్ కేటయింపు తరవాత వైసిపిలో నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి మెల్లగా బయటపడుతోంది. పార్టీలో ఉండేవారు ఉంటున్నారు. లేనివారు ఇతర పార్టీల్లో చేరుతున్నారు. అనేకులకు టిక్కట్లు దక్కకపోగా, కొందరిని వేరే నియోజకవర్గాలకు మార్చడంతో పార్టీలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇంతకాలం జగన్ నాయకత్వానికి ఎదురులేదని అంతా భావించారు. అయితే ఇదంతా పదవులు ఉన్నంత వరకే అన్నది స్పష్టం అయ్యింది. ఆయా జిల్లాల్లో అసమ్మతి సెగలు వైసిపిని కుదిపేసాయి.అలాంటిదేమీ లేదని నాయకులు ప్రకటించుకున్నా..బాలినేని ఎంతగా బుజ్జగించాల్సి వచ్చిందో చూస్తే తెలుస్తుంది. తమ నేతలకు టిక్కెట్లు దక్కనందుకు వారి అనుచరులు పలు జిల్లాల్లో ఆందోళనలు కొనసాగాయి. టిక్కెట్ రాకున్నా కొందరు అసంతృప్తి ఎమ్మెల్యేలు మెత్తబడ్డారు. తాము పార్టీకి విధేయుల మేనని ప్రకటించారు. తమ నాయకుడికి సముచిత స్థానం కల్పించకపోతే పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని కొందరు ప్రకటించారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు పార్టీకి తీవ్ర ఇబ్బందులు కలిగించాయని నేతలు చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం తాను జగన్ వెంటే ఉంటానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని కొందరు నేతలు తెలిపారు. అయితే నోటిఫికేసన్ వెలువడే నాటికి అబ్యర్థుల మార్పు ఉంటుందని కొందరు చెబుతున్నారు. అయితే వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మాత్రం అబ్యర్థుల మార్పు ఉండదని అంటున్నారు. నాలుగు అయిదు నెలల పాటు అభ్యర్థుల ఎంపికపై వైసీపీ కసరత్తు చేసింది. ఇప్పుడు అభ్యర్థుల మార్పు ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. అభ్యర్థుల మార్పు గందరగోళం అంతా టీడీపీ కూటమిలోనే ఉందన్న ఆయన.. వాళ్లను కవర్ చేసుకోవడానికి సోషల్ మీడియాలో వైసీపీపై టీడీపీ కూటమి తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు.. నలుగురు వ్యక్తులు వచ్చి చేరారని వైసీపీలో అభ్యర్థుల మార్పు ఉండదని స్పష్టం చేశారు . అయితే ఇలా మార్పు ఉంటుందని తెలిస్తే ఆశావహులు తమ రాజకీయాలు ప్రారంభిస్తారన్న ఉద్దేశంతో సజ్జల అలా అన్నారని.. పూర్తి స్థాయిలో చేతులెత్తేసిన అభ్యర్థుల్ని మార్చకపోతే.. చేజేతులా వదిలేసినట్లవుతుందన్న అభిప్రాయం ఉంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీల అభ్యర్థులకు.. బీఫామ్స్ ఇచ్చే వరకూ గ్యారంటీ ఉండదు. వారి కన్నా మెరుగైన అభ్యర్థి.. ఖచ్చితంగా గెలుస్తారనుకున్న అభ్యర్థి దొరికితే .. బీఫామ్ వారికే ఇవ్వడానికి రాజకీయ పార్టీలు వెనుకాడవు. ఎందుకంటే గెలుపు గుర్రాలే వారికి ముఖ్యం. అందుకే ఎన్డీఏ కూటమితో పాటు వైసీపీలోనూ కొన్ని స్థానాల్లో అయినా అభ్యర్థుల మార్పు ఖాయమని అనుకోవచ్చు. వారు ఎంత మంది అనేది మరో వారంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఈ నెల 25న సీఎం జగన్ నామినేషన్

**పులివెందుల అసెంబ్లీ బరిలో సీఎం జగన్**
**ఏప్రిల్ 25న సీఎం జగన్ నామినేషన్**
**మే 13న ఏపీలో జరగనున్న ఎన్నికలు**

విజయవాడ:ఏప్రిల్ 25, గురువారం.. ఇది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పులివెందుల అసెంబ్లీ స్థానం నుంచి నామినేషన్ వేయబోయే రోజు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం నామినేషన్‌కు ముహూర్తాన్ని ఖరారు చేసింది వైఎస్ఆర్ కాంగ్రెస్. ఈ నెల 25, గురువారం రోజున పులివెందులలో సీఎం జగన్ స్వయంగా నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేస్తారు. అనంతరం బహిరంగ సభలో సీఎం జగన్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు.ఏప్రిల్ 24న శ్రీకాకుళంలో బస్సుయాత్ర ముగించుకొని నేరుగా పులివెందుల వెళ్లనున్నారు సీఎం. అదే విధంగా ఈ నెల 22న సీఎం జగన్ తరుపున వైఎస్ అవినాష్ రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. కాగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి సతీశ్ కుమార్ రెడ్డిపై 90 వేల 110 ఓట్ల మెజారిటీతో వైఎస్ జగన్ గెలుపొందారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లోకి అడుగుపెట్టి 15 ఏళ్లు దాటుతోంది. 2009లో కడప లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా గెలిచారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అనూహ్య మరణం తర్వాత ఓదార్పు యాత్రతో జనంలోకి వెళ్లిన వైఎస్ జగన్.. ఆ యాత్రను అడ్డుకున్నందుకు



కాంగ్రెస్ పార్టీకి, లోక్‌సభ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. 2011లో కడప ఎంపీ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికలో వైఎస్ జగన్ ఏకంగా 5 లక్షల 45వేల 672 ఓట్ల తేడాతో గెలిచి రికార్డులు బద్దలు కొట్టారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల శాసనసభ స్థానం నుంచి పోటీ చేసిన వైఎస్ జగన్, 75వేల 243 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2019లోనూ పులివెందుల నుంచే పోటీ చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. 90 వేల 110 ఓట్ల మెజార్టీతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసుకున్నారు.ఇక ఏపీలో ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరించే అవకాశం ఉంది. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది.

# చంద్రబాబు సొంత జిల్లాలో సైకిల్ పంచాయితీ..



**ఆ అభ్యర్థి వద్దే వద్దు అంటున్న లోకల్ కేడర్**

ఆంధ్రప్రదేశ్‌లో అధికారమే లక్ష్యంగా దూసుకుపోతున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు సొంత జిల్లాలో సత్యవేడు సైకిల్ పంచాయతీకి బ్రేకులు పడేలా కనిపించడం లేదు.వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వడంతో అసమ్మతి వ్యవహారం టీడీపీ హైకమాండ్‌కు చుక్కలు చూపిస్తోంది. అభ్యర్థి కోనేటి ఆదిమూలం విషయంలో వెనక్కి తగ్గేది లేదని తెలుగు తమ్ముళ్ళు స్పష్టం చేస్తున్నారు. అభ్యర్థిని మార్చితేనే పనిచేస్తామంటూ హుకుం జారీ చేశారు. మరోవైపు సత్యవేడు టీడీపీ టికెట్‌ను ఆశించిన జేడీ రాజశేఖర్ రెబల్ అభ్యర్థిగా బరిలో ఉంటానంటూ, ఏకంగా ప్రచారం మొదలు పెట్టారు. ఇక మాజీ ఎమ్మెల్యే హేమలత కూతురు హెలెన్ కోనేటి ఆదిమూలంకు సహకరించేది లేదని స్పష్టం చేయడం టీడీపీ హై కమాండ్‌ను ఆలోచనలో పడేసింది.గత ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.. ఈసారి కూడా ఆపార్టీ టికెట్ ఆశించారు. కానీ టికెట్ రాకపోవడంతో సైకిల్ ఎక్కేశారు. కండువా మార్చి అదే సీటులో పోటీకి సిద్ధమయ్యారు. బలమైన కేడర్ ఉన్న సత్యవేడులో అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కేడర్ నుంచి అసహనం వ్యక్తమవుతోంది. పార్టీకోసం ఇంత మంది కష్ట పడి పనిచేస్తే.. వైసీపీ నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ ఇవ్వడమేంటి? ఇన్నాళ్లూ ఎవరి మీదైతే పోరాడామో.. అతని కోసమే ఇప్పుడెలా పనిచేయాలంటూ పార్టీని నిలదీస్తోంది లోకల్ సైకిల్ కేడర్.కోనేటి ఆదిమూలం వద్దే వద్దు అంటూ.. ఏడు మండలాల నేతలు, కార్యకర్తలు నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. అభ్యర్థికి సహకరించేది లేదంటూ లోకల్ కేడర్ గట్టిగా నిర్ణయించుకోవడంతో హైకమాండ్‌కు తలనొప్పిగా మారింది. సత్యవేడు టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే హేమలత కూతురు హెలెన్‌కు దాదాపు టికెట్ ఖరారని ముందుగా కేడర్ భావించింది. కానీ ఆదిమూలం తెరపైకి రావడంతో గొంతులో వెలక్కాయపడినట్టు అయింది. దీంతో అభ్యర్థికి సహకరించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు మాజీ ఎమ్మెల్యే హేమలత.మరోవైపు టీడీపీ టికెట్‌ను ఆశించిన జేడీ రాజశేఖర్ కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిని చవి చూసిన రాజశేఖర్.. ఈసారి టికెట్ రాకపోవడంతో జనంలోకి వెళ్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఫోటోతో జనం ముందుకు వెళ్లి.. అసలైన అభ్యర్థి తానేనని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ టికెట్ రాకపోతే రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగుతానంటున్నారు.

# సంపాదకీయం

శనివారం 13-04-2024

## మళ్లీ తెరపైకి ఈవీఎంలు...

ఈవిఎంల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. దేశంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ద్వారా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైన 1982 నుంచి వివాదాలు కొనసాగుతూనే వున్నాయి. తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన నోటీసుపై మరోసారి ఈవిఎంల పని తీరుపై చర్చను లేవదీసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందే ఇవిఎంలకు అనుబంధంగా ఉన్న వివిప్యాట్‌ల స్లిప్‌లను కూడా సమాంతరంగా లెక్కించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మే నెలలో జరగబోయే విచారణకు ముందు ఇసి తన నిర్ణయాన్ని ప్రకటించాలని సుప్రీంకోర్టు ఏప్రిల్ 1న జారీ చేసిన నోటీసులో పేర్కొన్నది. అయితే ఇప్పటి దాకా కేంద్రం గాని, ఎన్నికల సంఘం గాని వివిప్యాట్‌లను కూడా ఇవిఎంలతో పాటు లెక్కిస్తామని ప్రకటించలేదు. దీనిపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆదేశానుసారమే ఎన్నికల సంఘం నడుచుకుంటున్నదని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన పిటిషనర్ ఆరోపిస్తున్నారు. ఇప్పటి దాకా ఇవిఎంలో బ్లూ బటన్‌తో నొక్కిన ఓట్లను ఎలక్ట్రానిక్‌గా లెక్కిస్తున్నారు. ఇందులో పారదర్శకత, జవాబుదారీతనం లేదని పిటిషనర్‌తో పాటు పలు పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఇవిఎంతో పాటు వివిప్యాట్‌లో సీల్డ్ బాక్స్‌లో పడిన అన్ని ఓట్లను ప్రత్యక్షంగా లెక్కించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇప్పటి దాకా ఇవిఎంలో నమోదైన మొత్తం ఓట్లను కాకుండా ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు ర్యాండమ్‌గా 5 శాతం ఓట్లనే నేరుగా లెక్కిస్తున్నారు. ఈవిఎంలలో గోల్‌మాల్ జరిగే అవకాశముందని 21 రాజకీయ పార్టీలు వాదిస్తున్నాయి. ఇవిఎంలను హ్యాక్ చేసి తమకు అనుకూలంగా తీర్పును మలుచుకునే అవకాశాలు ఉన్నందున వివిప్యాట్‌లను కూడా లెక్కిస్తే అనుమానాలు తీరుతాయని పార్టీలు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కేరళలోని పరూర్ అనే ప్రాంతంలో తొలిసారిగా ఇవిఎం మిషన్ల ద్వారా ఓటింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అంతకు ముందు బ్యాలెట్లతోనే ఎన్నికలు జరిగేవి. దీని వల్ల ఖర్చుతో పాటు కౌంటింగ్ కూడా కష్టతరమవుతుందని, దీనికి బదులు ఓటర్లకు సౌలభ్యం, ప్రభుత్వానికి తక్కువ వ్యయంతో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయవచ్చనే భావనతో ఎన్నికల సంఘం ఇవిఎంలను ప్రవేశపెట్టింది. అయితే బాగా అభివృద్ధి చెందిన అమెరికా, జర్మనీ లాంటి దేశాల్లోనే పూర్తి స్థాయిలో కాకుండా 70 శాతం దాకా బ్యాలట్లతోనే పోలింగ్‌ను నిర్వహిస్తున్నారు. మన దేశంలోనే ఇవిఎంలతో 100 శాతం పోలింగ్ జరుపుతున్నారని, వీటిని ఏదో ఒక దశలో మార్చే అవకాశముందని వివిధ రాజకీయ పక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇవిఎం అంటే దీనికి ఒక కంట్రోల్ యూనిట్, బ్యాలటింగ్ యూనిట్, దానికి అనుబంధంగా వివిప్యాట్ ఉంటుంది. ఒక ఓటర్ పోలింగ్ బూత్‌లోకి వెళ్ళిన తర్వాత ఇవిఎంపై బ్లూ బటన్‌ను నొక్కి తనకు నచ్చిన అభ్యర్థికి, పార్టీకి ఓటు వేయవచ్చు. పక్కనే వివిప్యాట్‌లో ఓటర్‌కి తాను ఏ పార్టీకి, అభ్యర్థికి ఓటు వేశానో 7 సెకెన్ల పాటు దృశ్య రూపంలో కనిపిస్తుంది. ఆ తర్వాత ఆ వివిప్యాట్ స్లిప్ ఆటోమేటిక్‌గా ముద్రణ అయిన తర్వాత సీల్డ్ బాక్స్‌లోకి వెళుతుంది. అయితే ఇందులో పడిన అన్ని ఓట్లను ఎన్నికల సంఘం లెక్కించడం లేదు. ఇవిఎం బటన్ల ద్వారా నొక్కిన ఓట్లను లెక్కించి ర్యాండమ్‌గా ఓటర్ వేసిన ఓట్లు సరైనవా కాదా అని నిర్ధారించడానికి 5 శాతం మాత్రమే స్లిప్‌లను లెక్కిస్తున్నారు. ఈ యంత్రాలను ప్రభుత్వ రంగంలోని బిఇఎల్, ఇసిఐఎల్‌లు ఉత్పత్తి చేసి ఎన్నికల సంఘానికి సరఫరా చేస్తున్నాయి. విద్యుత్ అవసరం లేకుండా మారుమూల పల్లెల్లో కూడా బ్యాటరీతో నడిచే యంత్రాలలోని ఓట్లను తారుమారు చేస్తున్నారని, ముఖ్యంగా దేశంలో గడిచిన పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి సెలెక్టివ్‌గా ట్యాంపర్ చేస్తున్నదని సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌లో పార్టీలు, కొందరు పిటిషనర్లు ఆరోపించారు. పూర్తి పారదర్శకతతో ఓటర్ తీర్పు తారుమారు కాకుండా ఉండాలంటే ఎలక్ట్రానిక్ రూపంలోనే కాకుండా వివిప్యాట్‌ల స్లిప్‌లను కూడా లెక్కించి బేరీజు వేస్తే తీర్పులో గోల్‌మాల్ జరిగే అవకాశం లేదనే పిటిషన్‌పై సుప్రీం కోర్టు మొత్తం పిటిషన్ పూర్వాపరాలను విచారించిన తర్వాత వివిప్యాట్‌లను కూడా లెక్కించాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం, ఇసి సుప్రీం కోర్టు ఆదేశంపై తమ నిర్ణయం ఏమిటి అనేది తెలియజేయాలి. నిజానికి ఇవిఎంలలో గోల్‌మాల్ లేదనుకుంటే కేంద్రం వివిప్యాట్‌ల లెక్కింపునకు ఇసికి ఆదేశాలు ఇవ్వాలి. కాని ఆదేశాలు ఇసికి అందుతాయా లేదా ఇసి నిర్ణయం బయటికి వస్తుందా లేదా అనే సందేహాలు సర్వత్రా నెలకొన్నాయి. ఇవిఎంలను ప్రవేశపెట్టిన నాటి నుంచి ఏదో ఒక వివాదం చుట్టుముడుతూనే ఉన్నా కేంద్రం, ఎన్నికల సంఘం ఇవిఎంలతోనే ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

## హిందూపురంలో టీడీపీకి గట్టి పోటీ...

అనంతపురం, ఏప్రిల్ 12 చరిత్ర సృష్టించాలన్నా మేమే.. చరిత్ర తిరగరాయాలన్నా మేమే? నందమూరి నటసింహం ఫేమస్ డైలాగ్ ఇది? సినిమాల్లో సూపర్ హిట్ అయిన డైలాగ్‌తో రాజకీయాల్లోనూ వర్కౌట్ చేయాలనుకుంటున్నారు బాలయ్య. ఓటమంటే తెలియని హిందూపురంలో మూడోసారి గెలిచి హాట్రిక్ కొట్టాలనుకుంటున్న బాలయ్యకు చెక్ చెప్పేందుకు భారీ స్కెచ్చే వేసింది వైసీపీ. నాలుగు దశాబ్దాలుగా ఇతర పార్టీ జెండా ఎగరని చోట తొలిసారి విజయం సాధించి టీడీపీకి షాక్ ఇవ్వాలనుకుంటోంది. రాయలసీమకే పెద్ద దిక్కైన పెద్దిరెడ్డిని రంగంలోకి దింపింది. వైరిపక్షాలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో హిందూపురం ఎన్నిక హోరాహోరీగా మారింది. ఇంతకీ ఏ పార్టీ ఎత్తుగడ ఏంటి? రాష్ట్రంలో హిందూపురం నియోజకవర్గం పేరు చెబితే గుర్తొచ్చేది రెండే రెండు. ఒకటి టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, రెండోది తెలుగుదేశం పార్టీ. టీడీపీ అంటే హిందూపురం.. హిందూపురం అంటే టీడీపీ అన్నట్లు ప్రజల మదిలో సుస్థిరమైపోయింది ఆ నియోజకవర్గం. 1983లో టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఆ నియోజకవర్గంలో మరోపార్టీ జెండా ఎగరలేదు. అంతేకాదు టీడీపీ వ్యవస్థాపకుడు, అన్న ఎన్టీఆర్ వరుసగా మూడుసార్లు హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తదనంతరం ఎన్టీఆర్ వారసుడిగా హరికృష్ణ, ఈయన తర్వాత మరో కుమారుడు బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న బాలకృష్ణ హాట్రిక్ ప్రయత్నాల్లో ఉన్నారు. టీడీపీకి కంచుకోటగా మారిన హిందూపురంపై అధికార వైసీపీ భారీ స్కెచ్ రెడీ చేసింది. నాలుగు దశాబ్దాల టీడీపీ రికార్డును ఈ సారి బ్రేక్ చేసేందుకు పకడ్బందీ పావులు కదుపుతోంది. ఇన్నేళ్లుగా టీడీపీ గెలుస్తుందంటే దానికి ఆ పార్టీ బలంకన్నా.. ప్రత్యర్థుల మధ్య ఐక్యత లోపించడమే ప్రధాన కారణంగా గుర్తించిన వైసీపీ.. ఈ సారి హిందూపురంలో టీడీపీ వ్యతిరేకులు అందరినీ ఒకేతోవలో పెట్టేలా పావులు కదుపుతోంది. కొంతవరకు ఆ ప్రయత్నాల్లో సక్సెస్ అయింది. దీనికి కారణం వైసీపీలో నెంబర్ టూ లీడర్, సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని అంటున్నారు. హిందూపురంలో గెలవాలన్న ఏకైక టార్గెట్‌గా పెట్టుకున్న సీఎం జగన్.. ఈ సారి కురవ సామాజిక వర్గానికి చెందిన మహిళా నేత దీపికను అభ్యర్థిగా ప్రకటించారు. దీపికను గెలిపించే బాధ్యతను పెద్దిరెడ్డికి అప్పగించారు సీఎం జగన్. ఎన్టీఆర్ వారసుడిగా రాజకీయాల్లో ప్రవేశించిన బాలకృష్ణ 2014లో హిందూపురంలో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సెంటిమెంట్ ప్రకారం తన తండ్రి, సోదరుడి మార్గంలోనే హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ ఎన్నికల్లో రికార్డు మెజార్టీతో గెలిచిన బాలయ్య.. 2019 ఎన్నికల్లో కూడా మరోసారి జయకేతనం ఎగరేశారు. ఆ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అధినేత జగన్ వేవ్ ఉన్నప్పటికీ హిందూపురంలో మాత్రం.. బాలయ్య హవానే కనిపించింది. అంతేకాదు 2014 కంటే ఎక్కువ మెజార్టీ తెచ్చుకున్నారు బాలయ్య. అందుకే ఈసారి వైసీపీ అధిష్టానం వ్యూహం మార్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ హిందూపురంలో గెలిచి తీరాలన్న పట్టుదలతో ఏడాది క్రితం నుంచి పక్కా వ్యూహంతో ముందుకు కదులుతోంది. హిందూపురంలో బాలయ్య ప్రత్యర్థులుగా 2014లో నవీన్ నిశ్చల్, 2019లో మైనార్టీ నేత ఇక్బాల్ పోటీ చేశారు. ఐతే ఈ ఇద్దరికి నియోజకవర్గంలో ఇతర నేతలతో సఖ్యత లేకపోవడం వల్ల బాలయ్యపై విజయం సాధించలేకపోయారు. దీంతో ఈ సారి ఈ ఇద్దరినీ కాదని కురవ సామాజిక వర్గానికి చెందిన దీపికను బరిలోకి దించింది వైసీపీ. ఇప్పటివరకు నవీన్ నిశ్చల్, ఇక్బాల్, చౌళూరు రామకృష్ణారెడ్డి వర్గాల మధ్య విభేదాలు ఉండేవి. చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య, ఇక్బాల్ రాజీనామాతో ఇప్పుడు అంతా దీపిక వెనుక నడుస్తున్నారు. ఇలా హిందూపురంలో కేడర్ అంతా ఒకే గూటికి చేరడానికి తెరవెనుక తీవ్ర ప్రయత్నాలు జరిగాయి. సీనియర్ మంత్రి పెద్దిరెడ్డికి హిందూపురం బాధ్యతలు అప్పగించడం, ఆయన ఓ వారంపాటు నియోజకవర్గంలో తిష్ఠవేసి మొత్తం సెట్ చేయడంతో ప్రస్తుతానికి పార్టీ ఏకతాటిపై నడుస్తున్నట్లు కనిపిస్తోంది. హిందూపురంలో గెలుపు బాధ్యతలు తీసుకున్న రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి టార్గెట్ టీడీపీ అంటూ పావులు కదుపుతున్నారు. ఆయన ప్రయత్నాలన్నీ మంచి ఫలితాలివ్వడంతో ప్రస్తుతం నవీన్ నిశ్చల్, చౌళూరు వర్గీయులు దీపికకు మద్దతు పలుకున్నారు. వాస్తవానికి వైసీపీలో వర్గ విభేదాల వల్లే టీడీపీ విజయాలకు కారణమనే విశ్లేషణలు ఉన్నాయి. అందుకే ఈసారి అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తర్వాత బాలకృష్ణకు పక్కా స్కెచ్ వేయాలని నిర్ణయించారు. పార్టీ నేతల అండదండలు లభిస్తుండటం, నియోజకవర్గంలో తన సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉండటం వల్ల ఈ సారి పసుపు కోటను బద్ధలు కొడతానని అంటున్నారు దీపిక. బాలయ్యపై తీవ్ర విమర్శలు ఎక్కుపెడుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హిందూపురం ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన బాలకృష్ణ.. పార్టీ ఓటు బ్యాంకుపై ధీమాతో మూడోసారి గెలుపుపై నమ్మకంగా కనిపిస్తున్నారు. ఆయన హయాంలో నియోజకవర్గంలో చేసిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్లస్ అవుతాయనే విశ్లేషణలు ఉన్నాయి. ముఖ్యంగా కరోనా సమయంలో వ్యక్తిగతంగా బాలయ్య చేసిన సాయం ప్రజల్లో మంచి గుర్తింపు తీసుకువచ్చింది. తాగునీటి సమస్య పరిష్కారం, ఆసుపత్రి నిర్మాణం వంటివి బాలకృష్ణకు మంచి పేరు తెచ్చి పెట్టాయని చెబుతున్నారు. అయితే ఆయనకు అంతకుమించిన మైనస్లు ఉన్నాయంటున్నారు. రెండు నెలలకో మూడు నెలలకు ఒకసారి చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వస్తుంటారని.. కార్యకర్తలకు సంబంధించిన శుభకార్యాలు ఉంటేనే కనిపిస్తారనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా బాలయ్యను నేరుగా కలిసే అవకాశం లభించడం లేదని, పీఏల పాలనపై ప్రజలు విరక్తిగా ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో వైసిపి అభ్యర్థి కురుబ దీపికకు కొన్ని సానుకూల, ప్రతికూల అంశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ క్యాడర్ అంతా ఏకతాటిపై ఉండటం ఆమెకు ప్లస్‌గా చెబుతున్నారు. ఇదే సమయంలో హిందూపురంలో టీడీపీని ఓడించేంత శక్తిని ఆమె సాధించారా? అనే సందేహం వెంటాడుతోంది. ఏదిఏమైనా హిందూపురంలో తొలిసారి గట్టిపోటీని ఎదుర్కొంటోంది టీడీపీ. నాలుగు దశాబ్దాల కంచుకోటను కాపాడుకోడానికి శక్తివంచన లేకుండా కష్టపడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. మంత్రి పెద్దిరెడ్డి వ్యూహం ప్రకారం నడుస్తున్న వైసీపీ.. హిందూపురంలో ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాల్సివుంది.

## 17 నుంచి ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు



కడప, ఏప్రిల్ 12 శ్రీరామనవమి సందర్భంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లను సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభం కాగా.. శుక్రవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఏప్రిల్ 17 నుంచి 25వ తేదీ వరకుబ్రహ్మోత్సవాలు(జరుగనున్న నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంసందర్భంగా?. ఏప్రిల్ 12న తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొపారురు. ఆ తర్వాత ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. ఆ తర్వాత నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారుఏప్రిల్ 13న పసుపు దంచే కార్యక్రమం? ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఏప్రిల్ 13వ తేదీ ఉదయం పసుపు దంచే కార్యక్రమం చేపట్టనున్నారు. ఏప్రిల్ 17న ప్రారంభము కానున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ అత్యంత వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణంలో ఈ పసుపును వినియోగించనున్నారు. శ్రీ రామనవమి ఉత్సవాలుతిరుపతి శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 19వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఏప్రిల్ 17న శ్రీ రామనవమి సందర్భంగా ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉదయం 8 నుండి 9 గంటలకు శ్రీ సీత లక్ష్మణ, ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ రామనవమి ఆస్థానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై శ్రీరాములవారు ఆలయ మాడ వీధుల్లో విహరిస్తారు. ఏప్రిల్ 18న తేదీన ఉదయం సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు అభిషేకం చేస్తారు. ఉదయం 9 నుండి 10 గంటల వరకు టీటీడీ పరిపాలనా భవనం నుండి ఏనుగు మీద ముత్యాల తలంబ్రాలను ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళతారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ సీతారామ కల్యాణం వేడుకగా జరుగనుంది. రూ.1000/- చెల్లించి గృహస్తులు కల్యాణంలో పాల్గొనవచ్చు. వీరికి ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఏప్రిల్ 19న ఉదయం 8 గంటలకు తిరుపతిలోని శ్రీ నరసింహతీర్థం నుండి ఆలయ మర్యాదలతో తీర్థం తీసుకొచ్చి స్వామివారికి తిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామ పట్టాభిషేకం చేపడతారు. ఆ తరువాత బంగారు తిరుచ్చిపై శ్రీ సీతారామలక్ష్మణులను, ప్రత్యేక తిరుచ్చిపై శ్రీ ఆంజనేయస్వామివారిని మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఏప్రిల్ 20వ తేదీన ఖనిజ తోట ఉత్సవం జరుగనుంది. శ్రీకోదండరాముని తెప్పోత్సవాలు ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు శ్రీరామచంద్ర పుష్కరిణిలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు స్నపనతిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మొదటిరోజు ఐదుచుట్లు, రెండో రోజు ఏడు చుట్లు, చివరిరోజు తొమ్మిది చుట్లు తెప్పలపై స్వామివారు విహరిస్తారు.

## పొలిటికల్ గ్రౌండ్ కష్టమేనా

గుంటూరు, ఏప్రిల్ 12, ఎన్నికల ముందు వరకూ హడావిడి చేసిన మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఎన్నికలు సమీపించే సమయంలో కనిపించకుండా వెళ్లిపోయాడు. అంబటి రాయుడు అసలు రాజకీయాల్లోకి ఎందుకు రావాలనుకున్నాడు? ఎందుకు ఆగిపోయాడు? ఇది మనకు పడదు అని భావించాడా? ఏపీ రాజకీయాలపై విసుగుచెంది వెళ్లిపోయాడా? అన్నది మాత్రం తెలియరాలేదు. కానీ అంబటి రాయుడు ఊసే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో వినిపించడం లేదు. ఆయన అలా వచ్చి అలా వెళ్లిపోయాడు. క్రికెట్ లో వచ్చి తొలి బంతికే డక్ అవుట్ అయినట్లు రాయుడు కూడా రాజకీయాల్లో తొలి సీజన్ కే చాపచుట్టేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఎన్నికల వేళ ఫ్యాన్ పార్టీలో గందరగోళం వైసీపీలో చేరి... అంబటి రాయుడు అన్ని ఫార్మాట్లకు గుడ్ బై చెప్పాడు. చివరకు ఐపీఎల్ కు కూడా తాను గుడ్ బై చెప్పినట్లు ప్రకటించి వైసీపీ అధినేత జగన్ ను కలిశాడు. వైసీపీలో చేరిపోయారు. గుంటూరు ప్రాంతంలో ఆయన పర్యటించాడు. దీంతో గుంటూరు పార్లమెంటు నియోజవకర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని భావించారు. గుంటూరులో దాదాపు రెండు నెలల పాటు అన్ని వీధులు తిరిగాడు. అందిరతో మమేకమయ్యారు. రాయుడు అలా జనంలో తిరగడాన్ని చూసిన వారు ఇక రాజకీయాల్లోనూ రఫ్ ఆడిస్తారనుకున్నారు. కానీ ఉన్నట్లుండి తాను వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇంతలోనే ఏమైందన్న సందేహాలు ప్రతి ఒక్కరికీ కలిగాయి. అయితే దుబాయ్ లో జరిగే ఇంటర్నేషనల్ లీగ్‌లో ఆడేందుకే తాను రాజీనామా చేశానంటూ రాయుడు ట్వీట్ చేసి కొంత వరకూ అనుమానాలకు తెరదించేశాడు. మరోసారి బ్యాట్ చేతపట్టాలంటే రాజకీయంలో ఉండకూడదని అనుకున్న రాయుడు ఆ నిర్ణయం తీసుకున్నారని అందరూ సర్ది చెప్పుకున్నారు.

## సిస్టర్స్ వర్సెస్ బ్రదర్

కడప, ఏప్రిల్ 12, కడప జిల్లాలో వైఎస్ కుటుంబంలో అక్కా చెల్లెళ్లు ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఇద్దరూ కలసి రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. నిన్నటి నుంచి కడప జిల్లాలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రోడ్ షోలు, బహిరంగ సభల్లో వైఎస్ షర్మిలతో పాటు.. వైఎస్ సునీత కూడా పాల్గొంటున్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యను తమ ప్రచారంలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. వైఎస్ వివేకాను హత్య చేసిన వాళ్లు బయట తిరుగుతున్నారంటూ వాళ్లు జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. విరుచుకుపడుతున్నారు. వైఎస్ సిస్టర్స్ ప్రచారంతో వైసీపీ నేతలు కౌంటర్ ఇస్తున్నప్పటికీ వారు మాత్రం తాము ఆరోపణలు చేస్తూనే ముందుకు సాగుతున్నారు. ఎన్నికల వేళ ఫ్యాన్ పార్టీలో గందరగోళం నిందితులకు అండగా... 2019లో వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగితే ఐదేళ్ల పాటు నిందితులెవరో తేల్చలేకపోయారంటూ వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. నిందితులు ఎవరో తెలిసినా వారికి అండగా నిలబడుతూ న్యాయాన్ని అందకుండా చేస్తున్నారని ఇద్దరూ చెబుతూ వస్తున్నారు. తమ అన్న అధికారంలో ఉన్నప్పటికీ న్యాయం చేయలేకపోతున్నారని, నిందితుల పక్షాన నిలబడి తమకు అన్యాయం చేస్తున్నారని వారు ఎలుగెత్తి చాటుతున్నారు. ఈ ఎన్నికల్లో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయాలంటూ వారు అభ్యర్థిస్తున్నారు. అలాగే కడప ఎంపీ అవినాష్ రెడ్డిని కూడా ఓడించి వైఎస్ వివేకానందరెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలంటూ వారు ప్రజలను కోరుతూ వెళుతున్నారు. న్యాయయాత్ర పేరిట వీరు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఏపీలో కాంగ్రెస్ కు ఓటు బ్యాంకు లేకపోయినప్పటికీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సొంత జిల్లాలో ఈ ఇద్దరి అక్కా చెల్లెళ్ల పర్యటన.. అదీ జగన్ కు వ్యతిరేకంగా సాగుతున్న యాత్రకు ప్రజలు బాగానే వస్తున్నారు. కానీ అక్కడ కాంగ్రెస్ కు సరైన కార్యకర్తలు లేరు. పోలింగ్ బూత్ ల వారీగా ఏజెంట్లు కూడా దొరకని పరిస్థి?తి ఉండే అవకాశముందన్న నేపథ్యంలో విపక్షాల సహకారం వీరికి ఉందన్నది అధికార వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణ. టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పినట్లే షర్మిల నడుచుకుంటున్నారని, సునీత కూడా చంద్రబాబు ట్రాప్ లో పడిపోయారంటూ వైసీపీ నేతలు ప్రతి విమర్శలు చేస్తున్నారు. అయినా ఈ అక్కా చెల్లెళ్లను చూడటం కోసం జనం మాత్రం బాగానే వస్తున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

## ఆ నలుగురు.. గుడ్ బై

కర్నూలు, ఏప్రిల్ 12 కర్నూలు జిల్లాలో టీడీపీకి భారీ షాక్ తగిలే అవకాశం ఉంది. మూడు నాలుగు నియోజకవర్గాల్లో టీడీపీకి గడ్డు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. జిల్లాలో ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ నలుగురు నేతలు పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోంది. డోన్, పత్తికొండ టికెట్ ఆశించిన కేఈ ప్రభాకర్.. మంత్రాలయం టికెట్ ఆశించిన తిక్కారెడ్డితో పాటు ఆలూరు టికెట్ ఆశించిన వైకుంఠం మల్లికార్జున చౌదరి, పత్తికొండ టికెట్ ఆశావహురాలు మసాలా పద్మజ పార్టీ మారతారనే ప్రచారం జరుగుతోంది. పార్టీ అధినేత చంద్రబాబు తమను పట్టించుకోవడం లేదని నేతల్లో అసంతృప్తి నెలకొంది. దీంతో ఈ నలుగురు టీడీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని తిక్కారెడ్డిపై కేడర్ ఒత్తిడి చేస్తోంది. దీంతో రెండు మూడు రోజుల్లో తిక్కారెడ్డి కార్యచరణ ప్రకటించనున్నారు. మరోవైపు ఇప్పటికే కేఈ ప్రభాకర్ వైసీపీ అధిష్టానంతో టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి అసంతృప్త నేతలతో టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. కర్నూలు టీడీపీలో అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. మంత్రాలయం, ఆలూరు, ఆదోనీ, కర్నూలులో అసంతృప్తి భగ్గుమంది. మాజీ ఎమ్మెల్సీలు టీడీపీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ టీడీపీని వీడి వైసీపీలో చేరేందుకు సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. మంత్రాలయం నియోజకవర్గంలోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జి తిక్కారెడ్డి అసంతృప్తితో రగిలిపోతున్నారు. పదేళ్ల పాటు తాను నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉన్నానని, తాను గెలిచే అవకాశం ఉన్నప్పటికీ టీడీపీ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వకుండా మొండి చేయి చూపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుతిక్కారెడ్డి కచ్చితంగా ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని కేడర్ తీవ్రమైన ఒత్తిడి చేస్తోంది. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో తాను, తన కుటుంబ సభ్యులు పోటీ చేయాలని తిక్కారెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. టీడీపీ తనను మోసం చేసిందని, చంద్రబాబు తనను కనీసం పట్టించుకోలేదని తిక్కారెడ్డి ఆవేదన చెందుతున్నారు. ఆలూరు నియోజకవర్గంలో మసాల పద్మజా టీడీపీకి రాజీనామా చేసే అవకాశం ఉంది. మసాల పద్మజా ఎమ్మెల్సీగా పని చేశారు, టీడీపీ నేతగా ఉన్నారు. ఇక ఆదోనీ నియోజకర్గంలోనూ అదే అసంతృప్తి నెలకొని ఉంది.

## రెబల్స్ గా... టీడీపీ నేతలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 12 సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీలో అసమ్మతి సెగ తారాస్థాయికి చేరింది. ఆయా నియోజకవర్గాల్లో టికెట్లు ఆశించి భంగపడ్డ నేతలు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకొనిఉన్న మాకు టికెట్ ఇవ్వకుండా కొత్తవారికి ఇస్తే మేమెలా ఊరుకుంటాం. రెబల్ అభ్యర్థిగా బరిలోకిదిగి తమ సత్తా చూపుతామని పార్టీ అధిష్టానానికి కొందరు నేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో టీడీపీని అసమ్మతి నేతల భయం వెంటాడుతోంది. పాడేరు నియోజకవర్గంలో టికెట్ విషయంలో టీడీపీ అధిష్టానం షాక్ ఇవ్వడంతో ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కీలక నిర్ణయం తీసుకున్నారు. అనుచరులతో భేటీ అయిన ఆమె.. రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అరకులో మరో రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు సివేరి అబ్రహాం సిద్ధమవుతున్నారు. అరకు నుంచి ఆయన టికెట్ ఆశించినప్పటికీ.. అధిష్టానం మొండిచేయి చూపింది. దీంతో రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. మరోవైపు మాడుగుల నియోజకవర్గం టీడీపీ సీటుపై ఉత్కంఠ నెలకొంది. ఈ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పైలా ప్రసాద్ పేరును అధిష్టానం ప్రకటించింది. అయితే, ఆయన అభ్యర్థిత్వంపై స్థానిక టీడీపీ నేతలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థిని మార్చాలని టీడీపీ అధిష్టానంను డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే హైకమాండ్ వైఖరితో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పైలాకు వ్యతిరేకంగా రామానాయుడు వర్గం ర్యాలీలు, నిరసనలు చేస్తుంది. పైలా ప్రసాద్ పై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న క్రమంలో అధిష్టానం సైతం అభ్యర్థి మార్పు దిశగా ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో మధ్యే మార్గంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి పేరు తెరపైకి వచ్చింది.

# ఏపీకి మజ్లిస్ దూరమేనా


కర్నూలు, ఏప్రిల్ 12, తెలంగాణలో పుట్టిన ఎంఐఎం పార్టీ అన్ని రాష్ట్రాలకు విస్తరించేలా ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారు. అందులో కొంత సక్సెస్ అయ్యారు. మిగిలిన ప్రాంతీయ పార్టీల కంటే బెటర్ గానే కొన్ని రాష్ట్రాల్లో పార్టీ గుర్తు పై అభ్యర్థులు గెలిచేలా కూడా ఆయన శ్రమించారు. తెలంగాణకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో పాటు బీహార్ లోనూ కొన్ని స్థానాల్లో ఎంఐఎం గెలిచింది. ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్ ఎన్నికలలోనూ పోటీ చేసింది. చివరకు తమిళనాడు, కర్ణాటకల్లోనూ ఆ పార్టీ అభ్యర్థులను ఒవైసీ నిలబెట్టి మరీ అక్కడ పార్టీ జెండా ఎగరుతుందని ఆశించారు. ఇలా అన్ని రాష్ట్రాలకు తన పార్టీని విస్తరించాలన్న కసి ఒవైసీలో కళ్లలో కనిపించింది. అయితే ఎంఐఎం అధినేత ఒవైసీపై ఈ పరిస్థితుల్లో ఆరోపణలు కూడా వినిపించాయి. బీజేపీని గెలిపించడానికే ఒవైసీ పోటీ చేయించుస్తున్నారని కాంగ్రెస్ నేతలు పదే పదే విమర్శించారు. యూపీ, బీహార్, గుజరాత్, మహారాష్ట్రలలో పోటీ చేసినప్పుడు ఇవే ఆరోపణలు కాంగ్రెస్ నుంచి వినిపించాయి. కానీ అందుకు ఒవైసీ సమాధానం ఒక్కటే. నా పతంగి ఎక్కడైనా ఎగురుతుంది. నన్ను ఆపేదెవరు? నా పార్టీని విస్తరించడం కోసమే నేను పోటీ చేస్తున్నానంటూ ఆయన సమాధానమిచ్చేవారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దానితో సాన్నిహిత్యం మొదలు పెట్టారు. ఇప్పుడు హస్తంతో భాయి.. భాయి అంటూ కలసి నడుస్తున్నారు. ఏపీ ఎన్నికల్లో.. ఇప్పుడు లోక్ సభ ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. అయితే అక్కడ పోటీ చేస్తానని మాత్రం ఒవైసీ ఇప్పటి వరకూ ప్రకటించలేదు. గతంలో కర్నూలు, కడప, గుంటూరు వంటి స్థానాల్లో పోటీ చేసిన ఎంఐఎం ఈసారి ఆ ప్రయత్నమూ చేయడం లేదు. ఏపీ ఎన్నికలకు ఒవైసీ దూరంగా ఉంటున్నట్లే కనపడుతుంది. ఏపీ వైపు చూసేందుకు ఆయన ఇష్టపడటం లేదు. ఇటు తెలంగాణలో కాంగ్రెస్ తో సఖ్యత ఉన్న నేపథ్యంలో అసదుద్దీన్ ఒవైసీ ఏపీలోనూ దానికి మద్దతు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలాంటి ప్రకటన ఇప్పటి వరకూ అసదుద్దీన్ నోటి నుంచి వెలువడకపోవడంతో అది కూడా జరగదని అంటున్నారు. దీనికి కారణం కూడా లేకపోలేదు. వైఎస్ జగన్ కు ఒవైసీ మంచి మిత్రుడు. అయితే బీఆర్ఎస్ ఓటమి పాలయిన తర్వాత మాత్రం ఆ పార్టీ వైపు చూడటం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చెట్టాపట్టాలేసుకుని ఒవైసీ (బ్రదర్స్) తిరుగుతున్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించారు. అక్కడ షర్మిల పీ?సీ?సీ చీఫ్ గా ఉండటంతో ఆయన విశాఖ వెళ్లి మరీ మద్దతిచ్చి వచ్చారు. మరోసారి ఎన్నికల ప్రచారానికి వెళ్లే అవకాశముంది. అదే సమయంలో ఒవైసీ మాత్రం ఏపీ టూర్ వేస్తారా? లేదా? అన్నది మాత్రం తేలలేదు. ఇప్పుడు ఒవైసీ భాయ్ నిర్ణయం ఎలా ఉంటుందో మరి చూడాలి.

# తంబళ్ల పల్లిలో కొత్త అభ్యర్థేనా

తిరుపతి, ఏప్రిల్ 12, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కీలకమైన నియోజకవర్గం తంబళ్లపల్లె. ప్రస్తుతం ఇది వైసీపీ కీలక నాయకు డు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు ద్వారకానాథ్‌రెడ్డి చేతుల్లో ఉంది. అయితే. ఈ జిల్లాపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిపత్యాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో ఉన్న చంద్రబాబు.. ప్రతి సీటు విషయంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో తంబళ్లపల్లి నియోజకవర్గంపై మరింత ఎక్కువగా దృష్టి పెట్టారు. బలమైన నాయకుడిగా కనిపించిన.. ప్రముఖ కాంట్రాక్టర్ దాసరిపల్లె జయచంద్రారెడ్డికి తొలి జాబితాలోనే టికెట్ కన్ఫర్మ్ చేశారు అయితే.. తంబళ్లపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా బీసీ నేత శంకర్ యాదవ్ ఉ న్నారు. తొలుత ఈయనకే టికెట్ ఇవ్వాలని అనుకున్నా.. ఆర్థిక బలాబలాల నేపథ్యంలో జయచంద్రారెడ్డి వైపే చంద్రబాబు మొగ్గు చూపారు. అయితే.. ఇప్పుడు ఈ ఈక్వేషన్ సరికాదనే వాదన బలంగా వినిస్తుండడం గమనార్హం. చంద్రబాబు అనుకున్న స్థాయిలో జయచంద్రారెడ్డి ఆర్థికంగా ఇక్కడ ఖర్చు పెట్టకపోవడం గమనార్హం. దీనికి తోడు ఎంత మంది రెడ్లు బరిలో ఉన్నా.. పెద్దిరెడ్డి వర్గం ముందు..నిలబడగలిగే పరిస్థితి లేకపోవడంతో.. జయను మార్చాలంటూ.. టీడీపీలోనే చర్చ సాగుతోంది. ఇదే విషయాన్ని పార్టీ క్షేత్రస్థాయిలో నాయకులు కూడా తేల్చి చెప్పారు. దీనిపై గత వారం నుంచి పెద్ద ఎత్తున నియోజకవర్గంలో పోరు సాగుతోంది. పైగా.. జిల్లాలో యాదవ కమ్యూనిటీ కూడా.. తమకు ప్రాధాన్యం దక్కాలని కోరుకుంటోంది. ఈ నేపథ్యంలో ఇదే సామాజిక వర్గానికి చెందిన టీడీపీ ఇన్‌చార్జ్, శంకర్ యాదవ్‌ను ఇక్కడ నిలబెట్టాలన్నది టీడీపీ క్షేత్రస్థాయి నాయకులు చేస్తున్న ప్రధాన డిమాండ్.దీంతో ఈ వ్యవహారం..చంద్రబాబు కోర్టుకు చేరింది. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఐఅయితే.. ఆర్థికంగా తంబళ్లపల్లెలో నిలదొక్కుకుని.. వైసీపీ అభ్యర్థిని ఓడించే సత్తా ఉన్న నాయకుడు కోసం చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే.. ఇంచార్జ్‌శంకర్ యాదవ్‌కు ఇవ్వాలనేది స్థానిక టీడీపీ నాయకుల డిమాండ్. కానీ, ఇటు సామాజిక వర్గం పరంగానే కాకుండా.. పెద్దిరెడ్డి వంటిబలమైన వర్గాన్ని ఢీకొట్టే స్థాయిలో ఉండే నాయకుడి కోసం చంద్రబాబు ప్రయత్నించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎలా చూసుకున్నా.. తంబళ్ల పల్లెలో మార్పు తప్పదనే సంకేతాలు వస్తున్నాయి. మరి ఎవరికి అవకాశం చిక్కుతుందో చూడాలి

# బెంగళూరు కేఫ్‌లో పేలుడు కేసు.. ఎన్ఐఏ అదుపులో ఇద్దరు కీలక నిందితులు

బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో మరో ఇద్దరు కీలక నిందితులను జాతీయ దర్యాప్తు సంస్థ తాజాగా అరెస్ట్ చేసింది. బెంగాల్‌కు చెందిన ముసావీర్ షాజీబ్ హుస్సేన్, అబ్దుల్ మాథీన్ అహ్మద్ తాహాను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎన్ఐఏ వర్గాలు వెల్లడించాయి. పేలుడుకు పాల్పడిన వారిలో ఈ ఇద్దరు ప్రధాన కుట్రదారుల్లో ఒకరుగా ఎన్ఐఏ అధికారులు ఇప్పటికే గుర్తించారు. పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వీరిద్దరి ఆచూకీ కనిపెట్టేందుకు ఎన్ఐఏ బృందాలు దేశవ్యాప్తంగా తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈ క్రమంలోనే వీరి ఆచూకీ కోసం ఎన్ఐఏ రూ. 20 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించింది. ప్రధాన నిందితులైన ముసావీర్ షాజీబ్ హుస్సేన్, అబ్దుల్ మాథీన్ అమ్మద్ తాహాల సమాచారం తెలిపితే ఒక్కొక్కరిపై రూ. 10లక్షల వంతున రూ. 20 లక్షలను బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపింది. కేఫ్‌లో ముసావీర్ హుస్సేన్ షాజీబ్ ఐఈడీని అమర్చాడని పేర్కొంది. వీరి సమాచారం తెలిసిన వారు 080-29510900 ఫోన్ నంబర్‌కు కానీ,ఈ-మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరింది.బెంగళూరులోని ప్రముఖ రెస్టారెంట్ రామేశ్వరం కేఫ్‌లో మార్చి 1 శుక్రవారం బాంబ్ బ్లాస్ట్ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుడులో మొత్తం 10 మంది తీవ్రంగా గాయపడ్డారు.





# తిరుపతిలో అభ్యర్థుల చుట్టూ ఉద్యోగులు

తిరుపతి, ఏప్రిల్ 12 రాష్ట్రంలో ఎన్నికలు వేడి ప్రారంభమైంది. ఇప్పటికే అన్ని పార్టీల నాయకులు వారి స్థాయిలో ప్రచారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పలువురు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఉద్యోగులు ప్రచారంలో పాల్గొని సస్పెండ్ అవుతున్నారు. రాజకీయం అనేది ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించదు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎవరు ఎన్నికల ప్రచారంలో పాల్గొన రాదు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే వారి పై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంది.ఎన్నికల నియమావళి తెలిసి కొందరు నాయకులు నిబంధనలకు విరుద్ధంగా ఓ పార్టీ కి పని చేస్తున్నారు. పార్టీ ప్రచారం తో పాటు వారి పనులు వీరే భుజాన వేసుకుని చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ ప్రచారం, వారి సమాచారం గ్రూప్ లో పంపి ఇలా విచారణ ఎదుర్కొంటున్న వారు కొందరైతే.. సస్పెండ్ గురై ఇంట్లో ఉన్న వారు మరికొందరు. తెలిసి చేస్తున్న వారితో పాటు తెలియక జరిగి ఇబ్బందులు పడుతున్నారు వారు కూడా ఉన్నారు. రాజకీయ నాయకులు వారి అవసరం కోసం ప్రభుత్వ ఉ ద్యోగులను వాడుకుంటుంటే.. పదవులు వచ్చాక మీకు ఏం కాకుండా చేస్తామని హామీలు ఇచ్చిన వారు ఉన్నారు. పదవి రాకపోతే వారి పరిస్థితి ఏంటనేది గుర్తించడం లేదు ఉద్యోగులు.ప్రభుత్వ ఉద్యోగి, అనుబంధ శాఖల ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీ తరపున ప్రచారంలో పాల్గొన్న, పార్టీ కార్యక్రమాలలో ఉన్న, సామాజిక మాధ్యమాలతో పాటు వ్యక్తి గతంగా ప్రచారం చేసిన అందుకు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను ఎన్నికల కమిషన్ లేదా ఆయా జిల్లాల డీఈవో ( జిల్లా ఎన్నికల అధికారి) నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ దీనిపై విచారణ చేస్తుంది. సాక్షాదారాలు పరిశీలించిన తరువాత అది నిజమైతే జిల్లా ఎన్నికల అధికారికి లేదా స్థానిక ఆర్వో కు నివేదిక ఇస్తారు. ఇటీవల కాలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వచ్చే నాయకులు ఉద్యోగి ఇంటికి వచ్చి మాట్లాడిన, ప్రచారం చేసిన గిట్టని వారు ఫిర్యాదు చేయడం జరిగింది.

దీనిపై విచారణ కమిటీ సభ్యులు పూర్తి స్థాయిలో విచారణ అనంతరం చర్యలు తీసుకుంటారు. ఉద్యోగి నుంచి సైతం వివరణ తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇప్పటికే చాలా విభాగాల ఉద్యోగులు సస్పెండ్ కు గురైయ్యారు. అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఉద్యోగులే బలవ్వక తప్పదని ఎన్నికల అధికారులు హెచ్చరిస్తున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న కొందరు అభ్యర్థుల ఇంట్లోని వారు ప్రభుత్వ, అనుబంధ శాఖల ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం వారు ప్రచారం చేయలేకపోతున్న... వారి వర్గాలకు సంబంధించిన రహస్యంగా సమావేశాలు, విందు పార్టీలు ఇస్తున్నారు. ఇలాంటి వాటిపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు

# బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్

## -నేడు ఆయన వర్ధంతి



బీసీల రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ ఆయన అసలు పేరు బిందేశ్వరి ప్రసాద్ మండల్ భారతదేశ పార్లమెంటు సభ్యుడిగా మాజీ బీహార్ ముఖ్యమంత్రి గా,సంఘ సంస్కర్త గా, రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ (మండల్ కమిషన్ గా సుపరిచితం) కు చైర్మన్ గా వ్యవహరించాడు. అతను ఉత్తర బీహార్ లోణి సహర్సా లో అత్యంత ధనుకులైన యాదవ్ జమీందారీ (భూస్వాములు) కుటుంబం లో నమ్మించాడు. కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని "అదర్ బేక్ వర్డ్ క్లాసెస్" (ఇతర వెనుకబడిన కులాలు) గా నివేదిక ప్రకారం నివేదించింది. భారతీయ రాజకీయాల్లో తక్కువగా ఉ న్న, బలహీన వర్గాల కోసం పాలసీపై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది.బి.పి. మండల్ ( బిందేశ్వరి ప్రసాద్ మండల్ ) బీహార్ లోని బనారస్ లోని ఒక యాదవ్ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించాడు.. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగాడు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యని , దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేసాడు. 1930 లలో పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేసిండు. ఆ తరువాత పై చదువులకై అతను ప్రెసిడెన్సీ కళాశాల కలకత్తాలో చేరిండు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమైన పరిస్థితుల కారణంగా, అతను తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది.మండల్ తన 23 వయేటా జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యాడు. 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసాడు. అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదలైంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యునిగా ఎన్నికయ్యాడు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మీలపై అగ్రవర్ణ రాజుపుత్రులు దాడి చేయడాన్ని నిరసించాడు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మైనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్.ఎస్.పి) లో చేరాడు. ఎస్.ఎస్.పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు చైర్మన్ గా నియమించబడ్డాడు. 1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్.ఎస్.పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల 1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి 1967 లో 69 సీట్లు వచ్చాయి. బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ యేతర ప్రభుత్వం ఏర్పడింది. అతను పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసాడు. కానీ పార్టీలో, ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1 న అతను బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించాడు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు. ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకవచ్చింది. ప్రధానితో అతను మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అతను తరచూ తన మంత్రులకు, "ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలల్లో ఏ కులతత్వాన్ని సహించవద్దు" అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించాడు. 1967 మార్చి 5న అతను సోషిత్ దళ్ (అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించాడు. 1967 నుండి 1970 వరకు లోక్‌సభ సభ్యునిగా ఉన్నాడు. 1972 లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యాడు. 1972 లో అప్పటి బీహార్ ముఖ్య మంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు. ఆ తర్వాత 1974 లో శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. 1977 లో జనతా పార్టీ తరపున లోక్ సభకి ఎన్నికై 1979 వరకు కొనసాగాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించాడు. మండల్ తన రాజకీయ జీవితంలో సోషలిస్ట్ రాజకీయాల ఆలోచనపరుడిగా పని చేసాడు.మండల్ కమిషన్ : 1978 డిసెంబరులో మొరార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమిషన్ వేసాడు దీనిని మండల్ చైర్మన్ గా వ్యవహరించాడు. అతని కమిషన్ నివేదిక 1980 డిసెంబర్ 31 లో పూర్తయింది. అన్ని ప్రభుత్వ, విద్యా సంస్థలలో ఇతర వెనుకబడిన తరగతుల (ఒ.బి.సి) అభ్యర్థులకు రిజర్వు సీట్లను ఒక నిష్పత్తి ప్రకారం కేటాయించాలని సిపారసు చేసాడు. కమిషన్ నివేదిక ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పరిశీలనలోకి వచ్చింది. కానీ అమలు జరగలేదు. ఒక దశాబ్దం తరువాత ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ఈ సిఫార్సులను ఆమోదించాడు.

# మే 24 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

విజయవాడ, ఏప్రిల్ 12 ఏపీలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఫస్టియర్ ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. సెకండియర్ ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా.?, సప్లిమెంటరీలో పాస్ అయ్యారా.? వంటివి మార్కుల జాబితాలో ఏమీ వివరాలు ఉండవని.. విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు.ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు అప్లై చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసుకోవచ్చు. పరీక్షలు పూర్తయిన 22 రోజుల్లోనే రికార్డుస్థాయిలో ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించడం విశేషం. ఫలితాల్లో ఎప్పటిలాగా కృష్ణా జిల్లా 84 శాతంతో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. గుంటూరు జిల్లా 81 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో, 79 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,559 సెంటర్లలో మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 2 నుంచి 20 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి ప్రథమ సంవత్సరం పరీక్షలకు 5,17,617 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,35,056 మంది అభ్యర్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. వీరిలో 9,99,698 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి కాగా అధికారులు ఫలితాలు విడుదల చేశారు.

## లింగాల, సింహాద్రిపురంలో షర్మిల యాత్ర

కడప,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు వైఎస్సార్ జిల్లా పులివెందులలో బస్సు యాత్రను చేపట్టారు. మాజీమంత్రి వైఎస్ వివేకా కుమార్తె సునీతతో కలిసి రోడ్షోలు, సభల్లో పాల్గొంటారు. లింగాల, సింహాద్రిపురంలో పర్యటన అనంతరం సాయంత్రం ఆరున్నర గంటలకు పులివెందుల చేరుకుంటారు. అక్కడ రోడ్షో అనంతరం సభలో ప్రసంగిస్తారు. షర్మిలకు మద్దతుగా సునీత దంపతులు కూడా ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. నియోజకవర్గంలోని పలువురు నేతలను నిన్న కలిశారు.

# బద్వేల్ లో కూటమి తరపున ఎన్నికల ప్రచారం

బద్వేలు,బద్వేలు మున్సిపాలిటీ చెన్నంపల్లె గ్రామంలో శుక్రవారం కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య తరపున నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు కూటమి బిజెపి అభ్యర్థి రోశయ్య కమలం గుర్తుపై ఓట్లు వేయాలని వారు ఓటర్లను కోరారు తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకట సుబ్బారెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ కరపత్రాలు ఇచ్చారు మే 13వ తేదీ జరిగే పోలింగ్లో కమలం గుర్తుపై ఓట్లు వెయ్యాలని వారు కోరారు

# టిఫిన్ చేస్తున్న వారిపై దూసుకుపోయిన కారు

## బాలుడు మృతి

అనకాపల్లి,అనకాపల్లి జిల్లా కసింకోట మండలం బయ్యవరం హెరిటేజ్ కంపెనీ ఎదురుగా జాతీయ రహదారి పక్కన టిఫిన్ చేస్తున్న వారిపై అవంతి కాలేజీ బస్సు దూసుకుపోయింది. ఘటనలో ముస్లిం కుటుంబానికి చెందిన బాలుడు గౌస్(12) మృతి చెందాడు.మరో అయిదురికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు. పెందుర్తి నుండి పిఠాపురం కారులో వెళ్తూ టిఫిన్ చేసేందుకు బయ్యవరం వద్ద బాధిత కుటుంబం ఆగింది

# రంపచోడవరంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత ఎన్నికల ప్రచారం

అరకు ,అరకు పార్లమెంట్ రంపచోడవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత . సీతపల్లి గ్రామంలో శ్రీ గడి బాపనమ్మ అమ్మవారి దర్శనం అనంతరం ప్రచార ర్యాలీ రథంపై ప్రారంభించి రంపచోడవరం మెయిన్ రోడ్ వరకు కొనసాగిన ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో యున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన కొత్తపల్లి గీత. ఈ సందర్భంగా రోడ్ షో లో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి ఇదే నాంది . అనంతరం అడ్డతీగలలో నిర్వహించిన బహిరంగ సమావేశంలో రాస్టంలో జగన్ సైకో అయితే ఇక్కడ మరో సైకో అనంత బాబు అని . గిరిజనులను అడ్డంపెట్టుకొని రాజకీయం చేస్తున్నాడని ఆమె తెలిపారు . ఓ౦ం అభ్యర్థి మిరియాల శిరిశా దేవి మాటాడుతూ అనంత బాబు ఏజన్సీ గిరిజనుల పేరుతో దోపిడి సాగిస్తున్నాడని విమర్శించారు ... ఉమ్మడి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి రానున్న ఎన్నికలలో అరకు పార్లమెంట్ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొత్తపల్లి గీత, మరియు రంపచోడవరం ఎమ్మెల్యే టీడీపీ ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీష ను గెలిపించాలని పిలుపునిచ్చారు . ప్రచారంలో ఉమ్మడి పార్టీలకు చెందిన పలువురు నాయకులు,ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, మహిళామణులు, నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా నీరాజనాలు అందించారు.....

# బారాముల్లా లోక్‌సభ స్థానం నుంచి ఒమర్ అబ్దుల్లా పోటీ



శ్రీనగర్: జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ఈ మేరకు శుక్రవారం ప్రకటించారు. పార్టీకి కంచుకోటగా ఉన్న సెంట్రల్ కశ్మీర్‌లోని శ్రీనగర్ నియోజకవర్గం నుంచి ప్రముఖ షియా నాయకుడు అగా సయ్యద్ రుహుల్లా మెహదీ పోటీ చేస్తారని తెలిపారు.కాగా, లోక్‌సభ ఎన్నికల్లో బారాముల్లా స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు.ఉత్తర కశ్మీర్‌పై బీజేపీ ఎక్కువగా దృష్టి సారించిందని తెలిపారు. అందుకే తాను ఇక్కడ పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. 'ఉత్తర కశ్మీర్‌లో ఈ శక్తులు ఓడిపోవాలని నేను కోరుకుంటున్నా' అన్ని అన్నారు.మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో తన పోరాటం ఒక వ్యక్తిపై కాదని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. బీజేపీ కుట్రలు, ద్రోహం, రాజకీయ కుతంత్రాలకు వ్యతిరేకంగా అని అన్నారు. ఎన్సీ ఉపాధ్యక్షుడైన ఒమర్ అబ్దుల్లా 2009 తర్వాత తొలిసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా దక్కే వరకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆయన ప్రమాణం చేశారు.

# మళ్లీ వైఎస్ఆర్సీపి జెండా ఎగరవేద్దాం ఎమ్మిగనూరు ను అభివృద్ధి చేసుకుందాం

ఎమ్మిగనూరు,పట్టణంలోని మిలిటరీ కాలనీ దరగా దగ్గర నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక వార్డ్ కౌన్సిలర్ రజిత ప్రతాపరెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారంబ్బ మొదలుపెట్టారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మిగనూరులో మరోసారి వైఎస్సార్సీపీ జెండా ఎగుర వేద్దామని ఎమ్మిగనూరు నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పిలుపునిచ్చారు.29 వ వార్డు మిలిటరీ కాలనీ లో ఇంటింటికీ తిరుగుతూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్పపాదయాత్రలో ప్రజల ఇబ్బందులను చూసి వారి అభివృద్ధికి నవరత్నాల పథకాలు తీసుకువచ్చారన్నారు. గతం లో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రజాప్రతినిధులందరినీ ప్రజల దగ్గరకు పంపించారని చెప్పారు. దీంతో ప్రజాప్రతినిధులు ప్రభుత్వం చేసిన మేలు వారికి వివరించడంతో పాటు ఇంకా అవసరమైనవి ఏమైనా ఉంటే తెలియ జేసే అవకాశం కల్పించారన్నారు. ఈ ప్రచారంలో బుట్టా శివ నీలకంఠ వార్డ్ నాయకులు మామయ్య,నరసింహులు, శివారెడ్డి,తేజా రెడ్డి,గోకరమ్మ, నారాయణ,శివ,పాండు, నాగరాజు,పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య,పట్టణ అధికార ప్రతినిధిసునీల్ కుమార్, రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచాని వెంకటేష్ వక్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ అబ్రార్,కౌన్సిలర్లు డిష్ కేశవరెడ్డి ఇన్చార్జులు వడ్డే వీరేష్,తార రాజశేఖర్, నాయకులు మహేశ్వర్ రెడ్డి,మంజునాథ్, వెంకటేశ్వర్ రెడ్డి,సలీం,యూసుఫ్,ప్రభాకర్, బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీని వీడి టీడీపీ లోకి చేరిక.

**టిడిపి పార్టీలోకి చేరిన వారితో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.**



నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రం రుద్రవరం లోని ఎస్.సి. కాలనీకి చెందిన టి.డి.పి వార్డు మెంబర్ అయిన సుంకయ్య ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. శుక్రవారం ఆళ్లగడ్డలోని టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ సమక్షంలో వైసిపి కార్యకర్తలు మౌలాలి, ఎర్రన్న, ఓబులేసు, చిన్నయ్య, జక్రయ్య, కోటకొండ నరసింహులు వీరి అనుచర వర్గం 75 కుటుంబాలు వైస్సార్సీపీ పార్టీ నీ వీడి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. వీరికి భూమా అఖిలప్రియ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ వైసీపీ వీడి తమ పార్టీలో చేరిన వారికి అందరికీ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.

**పాత్రికేయులతో మాట్లాడుతున్న విద్యుత్ ఏఈ రాఘువేంద్ర రెడ్డి.**




నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:-నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాఘువేంద్రా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూరుద్రవరం మండల విద్యుత్ వినియోగదారులకు డ ఆల్ సబ్ స్టేషన్ ఆపరేటర్లకు తెలియజేయడం ఏమనగా రేపు 13-04-2024 వ తేదీన రెండవ శనివారం కనుక సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కలదు కావున ఉదయం 08-00 గంటల నుండి మధ్యాహ్నం 02-00 గంటల వరకు విద్యుత్ సప్లై ఉండదు కావున గ్రామాలలోని ప్రజలు సహకరించవలసినదిగా కోరుచున్నాము .అలాగే త్రీ ఫేస్ సప్లై టైం ని కూడ మార్చడం జరిగిందన్నారు.సమయాలు00-00 టు 08-00 గంటల వరకు వ్యవసాయానికి త్రీ ప్లేస్ విద్యుత్ సౌకర్యం ఉంటుందన్నారు. కావున రైతులు వినియోగదారులు ప్రజలు సహకరించాలని ఏఈ కోరారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల ప్రభంజనం.

**ప్రిన్సిపల్ సంగేపు నాగేశ్వరరావు.**

**బై. పీసీ లో 917/1000 మార్కులు..**

**సి. ఈ. సీ 452/500 మార్కులు.**



AP MODEL SCHOOL & JR. COLLEGE, RUDRAVARAM

INTER RESULT MARCH-2024

| YEAR | GROUP | APPEARED | PASS | FAIL | PASS % |
|---|---|---|---|---|---|
| I YEAR | MPC | 5 | 4 | 1 | 80 |
| | BPC | 23 | 12 | 11 | 52 |
| | CEC | 29 | 16 | 13 | 55 |
| TOTAL | | 57 | 32 | 25 | 56 |
| II YEAR | MPC | 7 | 5 | 2 | 71 |
| | BPC | 9 | 6 | 3 | 67 |
| | CEC | 13 | 8 | 5 | 62 |
| TOTAL | | 29 | 19 | 10 | 66 |

నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:-మండల కేంద్ర సమీపంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు అని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు ఒక ప్రకటన లో అన్నారు. బై.పిసి నందు ఆర్.శశి కళ 917 మార్కులు సాధించి మండల, జిల్లాలో మంచి మార్కులు సాధించారు అని అన్నారు.అదేవిధంగా సీ ఎచ్ దివ్య 864 మార్కులు, ఎంపీసీ లో బి.వంశి 816 మార్కులు, సి .ఈ. సీ నందు మహీధర్ యాదవ్ 828 మా ర్కులతో మంచి స్థాయి మార్కులు సాధించి ఉన్నతంగా నిలిచారు. జూనియర్ విభాగంలో సి. ఈ . సీ నందు డి .సంధ్యారాణి 452/500 మార్కులు ,ఎంపీసీలో మంజుల 395/470 మార్కులు, బై . పి.సీ నందు శరణ్య 391/440 సాధించి జిల్లాలో ఉత్తమ మార్కులు సాధించారు. కళాశాల యందు రెండవ సంవత్సరం విద్యార్థులు 29 మందికి 19 మంది పాస్ అయినారు. 66%పాస్ పర్సంటేజ్ సాధించినారు. మొదటి సంవత్సరనీ విద్యార్థులు 57 మందికి గాను 32 మంది పాస్ అయినారు.56% పాస్ పర్సంటేజ్ సాధించినారు అని అన్నారు .మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు అందరినీ కళాశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం అందరూ కలసి అభినందనలు తెలిపారు.



# ఎన్నికలకు సమయాత్తంకండి......నల్లమిల్లి.

**సీటు మనదే గెలుపు మనదే..**

**పార్టీ శ్రేణులు అభిమానులు రెడీగా ఉండండి.**

అనపర్తి శ్రీ ప్రస్థానం ప్రతినిధి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ మళ్లీ తిరిగి తెలుగుదేశం పార్టీకే వస్తుందని ఎమ్మెల్యేగా తనే పోటీ చేస్తానని పార్టీ శ్రేణులకు అభిమానులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. అనపర్తి మండలం పాలమూరు మహేంద్రవాడ తదితర గ్రామాలలో ముఖ్య నాయకులు బూత్ ఇన్చార్జిలు తో జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన అనపర్తి ఎమ్మెల్యే టికెట్ తెలుగుదేశం పార్టీకే వస్తుందని పార్టీ శ్రేణులు అభిమానులు



సమాయుత్తంగా ఉండాలని ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా సీటు మనదే గెలుపు మనదే అని ఆయన అన్నారు పార్టీ శ్రేణులు అభిమానులు ఎవరు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని అధికార పార్టీకి దిట్టైన అభ్యర్థిని బరిలో దించకపోతే గెలుపు అసాధ్యమని ఎన్డిఏ కూటమికి సమాచారం ఇచ్చామని దాంతో పునర్ ఆలోచనలో ఉన్నారని తప్పక ఎమ్మెల్యే టికెట్ మనకే వస్తుందని తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని తెలుగుదేశం పార్టీ పోటీ చేయవలసింది తనకోసం కాదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ప్రజలను కాపాడుకునే దిశగా తెలుగుదేశం పార్టీ ఉనికిని కాపాడవలసిన బాధ్యత అధిష్టానానికి ఉందని ఒకవేళ అలా కానీ ఎడల తెలంగాణలో తెలుగుదేశం ఎలా అయితే అయిందో అనపర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పరిస్థితి అదే అవుతుందని అనే విషయాన్ని కూడా ఎన్డీఏ కూటమి వివరించామని కనుక అధిష్టానం పునరాలోచనలో ఉన్నారని కనుక తప్పక సీటు మనకే వస్తుందని తెలుగుదేశం కార్యకర్తలకు శ్రేణులకు అభిమానులకు పిలుపునిచ్చారు అంతవరకు న్యాయం కోసం నల్లమిల్లి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి వెంకటరామారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఈశ్వరరెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు,జియన్నరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు అంకితమైన నాయకుల్ని మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.... పడాల రాము





బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో న్యాయం కోసం నల్లమిల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నల్లమిల్లి కుటుంబ సభ్యులతో పాటు కొమరిపాలెం లో తిరుగులేని జననాయకుడు పడాల రాము దంపతులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబానికి మద్దతుగా నిలుస్తూ ఆయన వెంట గ్రామంలోని గడపగడపకు వెళ్లారు ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గతంలో రాజకీయాలు చాలా హుందాగా ఉండేవని అంతేకాకుండా నాయకులు పూర్తిగా ప్రజాసేవకే అంకితమై రాజ్యపాలన చేసేవారని కానీ ఇప్పుడు రాజకీయం కూడా ఒక వ్యాపారంలా మారిందని అంతేకాకుండా అనపర్తి నియోజకవర్గం లో నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక దొంగ దారిన దొడ్డిదారిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్యే టికెట్ రాకుండా చేయాలని చూస్తున్నారని కానీ ప్రజల కోసం ప్రజలతో కలిసి ఉండే నాయకుడిని ప్రజాసేవకే అంకితమైన నాయకుడికి టిక్కెట్ ఇవ్వకుండా వేరే ఎవరికీ ఇస్తే ఇక్కడ గెలిచే విధానం లేదని వైకాపాను ఓడించాలి అంటే బలమైన నాయకుడు మన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాత్రమే అని అటువంటి నాయకుడికి అండగా నిలబడి గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు అనంతరం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కొమరిపాలెం గ్రామంలో నియంతల పాలన నడుస్తుందని అందుకే కొమరపాలంలో న్యాయం కోసం నల్లమిల్లి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిసి గ్రామంలోని ప్రజలు ఎవరు బయటకు రావడం గానీ హారతులు ఇవ్వడం గానీ మద్దతు తెలపడం గాని చేస్తే తగిన చర్యలు ఉంటాయని హుక్కుం జారీ చేశారని కానీ ఆ నియంతల మాటలు ఎవరూ పట్టించుకోకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాందంగా బయటకు వచ్చి మా నల్లమిల్లి కుటుంబానికి మద్దతుగా నిలిచారని ప్రతి చోట ప్రజలు ఇస్తున్న మద్దతుకు వాళ్లకు పాదాభివందనం చేయడం తప్ప నేను ఏమిచ్చి రుణం తీర్చుకోగలను ఆయన బావోద్వేగానికి లోనయ్యారు. అలాగే కొమరిపాలెం నియంతలకు గట్టి హెచ్చరికను కూడా జారీ చేశారు ఈ కార్యక్రమంలో నల్లమిల్లి కుటుంబ అభిమానులు తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో సామాన్య ప్రజలు అభిమానులు పాల్గొన్నారు

# వైసిపి కి భారీ షాక్..





దొర్నిపాడు, ఏప్రిల్ 12, శ్రీ ప్రస్థానం న్యూస్:- మండల పరిధిలోని రామచంద్రా పురం గ్రామంలో వైసిపి కి భారీ షాక్ తగిలింది. వైసిపికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మి శిరీష, మాజీ సొసైటీ చైర్మన్, బబ్బూరి వెంకట స్వామి దంపతులతో సహా తమ అనుచర వర్గానికి చెందిన 5 గురు వార్డు మెంబర్లతో పాటు తమ సుమారు 150 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ మంత్రి ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, ఆధ్వర్యంలో గురువారం నాడు తెలుగు దేశం పార్టీలో చేరారు....వీరందరికీ కూడా టిడిపి అభ్యర్థి భూమా అఖిల ప్రియ, టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. టి డి పి.పార్టీ తీర్థం పుచ్చుకున్న అనంతరం బబ్బురి వెంకటస్వామి మాట్లాడుతూ.. నాలుగున్నర సం " కాలంలో వైపిపి పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన కూడా తగిన గుర్తింపు రాకపోవడం వల్ల వైసిపి నీ వీడి.. టిడిపి కండువా వేసుకోవడం జరిగిందన్నారు.. ఆళ్లగడ్డ నియోజకవర్గం టి డి పి. నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్నా భూమా అఖిల ప్రియను అత్యధిక మెజార్టీ తో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు...అనంతరం భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ చంద్రన్న సారధ్యం లోనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందనీ.. అలాగే భూమా కుటుంబం అయితేనే కార్యకర్తలకు భరోసా అని నమ్మి నేడు గ్రామ ప్రజలందరూ కూడా వైసిపినీ వీడి.... టి డి పి.లోకి స్వచ్ఛందంగా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.. ఇదే రెట్టింపు ఉత్సాహం తో ప్రతి ఒక్కరూ కూడా సైనికుల్లా పోరాడి రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీనీ అత్యధిక స్థానాల్లో గెలిపించి చంద్ర బాబు నాయుడు,నీ ముఖ్య మంత్రి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కూడా కలిసి కట్టుగా పనిచేయాలని టి డి పి.కార్యకర్తలకు పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు సిద్ధి సత్యం, మాజీ సర్పంచ్ సిద్దినారాయణ, భూమా సందీప్ రెడ్డి, భూమా సంతోష్ రెడ్డి,మల్లేష్ చౌదరి, నారాయణ స్వామి, వెంకట నాయుడు, డీలర్ రమణ, చక్రవర్తి నాయుడు, కొత్తపల్లి సురేంద్ర, టిడిపి,నాయకులు, భూమా శోభా నాగిరెడ్డి దంపతులు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

# వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి



శ్రీ ప్రస్థానం: వంగూర్, ఏప్రిల్ 13 నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొల్లే నాగయ్య మనమరాలు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో శుక్రవారం నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపి రాములుతో పాటు సీనియర్ నాయకులు నారాయణ రావు, అంజన్ రెడ్డి, సురేష్, నాగయ్య, కొండల్ రెడ్డి, సాయిలు, మల్లేష్, గెల్వయ్య,సైదులు, సురేందర్, శ్రీను, తదితరులు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




శ్రీ ప్రస్థానం: అచ్చంపేటలో అమరవీరుల స్తూపం దగ్గర రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అమరవీరుల ఆశయ సాధన చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాము ఆటో కార్మికుల సమిష్టి కృషి మార్చి ఒకటో తారీకు నుండి ఈ వేసవి కాలం మొత్తం ఫిల్టర్ వాటర్ చల్లని వాటర్ ప్రజల శ్రేయస్సు కొరకు ఎండలు బీభత్సవంగా కొడుతున్నాయి కాబట్టి వేసవి దృష్టిలో పెట్టుకొని అచ్చంపేట ప్రాంతానికి విచ్చేస్తున్న ప్రజలకు దాహార్తి తీర్చడానికి రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఇంకా ఈ మూడు నెలలు కూడా ఈ చలివేంద్రం ఉంటుంది ప్రజలందరూ కూడా దాహార్తి తీర్చుకోవాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు మహబూబ్ అలీ ఉపాధ్యక్షులు వెంకటేష్ ఉపాధ్యక్షులు ఉస్మాన్ గౌరవ అధ్యక్షులు అషు ప్రధాన కార్యదర్శి శంకర్ కోశాధికారి అఖిల్ మీడియా ఇంచార్జ్ అన్వర్ గౌరవ సలహాదారులు ముస్తాక్ కాజా మియా హరి సింగ్ శ్రీనివాసచారి స్టీరింగ్ కమిటీ యాక్షన్ కమిటీ సభ్యులు జహంగీర్ బురాన్ చందు కాజ మియాఅశోక్ శివ చ చాంద్ మియా లక్ష్మయ్యఅజ్జు షౌకత్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# పెద్ద కంబలూరు గ్రామంలో గంగమ్మ తిరుణాల.

**తిరుణాలకు ముస్తాబైన గంగమ్మ దేవాలయం.**

**పలు వీధుల వెంబడి పూజలు అందుకుంటున్న ఒంటి కొమ్ము బొల్లావు.**





నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని పెద్ద కంబలూరు గ్రామంలో గంగమ్మ తిరుణాలకు ముస్తాబైన దేవాలయం. శుక్రవారం పెద్ద కంబలూరు గ్రామ ప్రజలు మాట్లాడుతూ 13 -04-2024 శనివారం నుండి 14-04-2024 ఆదివారం వరకు గంగమ్మ తిరుణాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మండలములోని పలు గ్రామాలలోని ప్రజలందరూ గంగమ్మ తల్లి తిరుణాలను వీక్షించి తల్లి దీవెనలను పొందాలని వారు కోరారు.

# కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం.

నంద్యాల/రుద్రవరం–శ్రీ ప్రస్థానం:- మండల పరిధిలోని పేరూరు, చిలకలూరు, చందలూరు, మందలూరు, బి నాగిరెడ్డిపల్లి, మాచినేనిపల్లి గ్రామాలలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ జలవనురుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తల ముఖ్య నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి గంగుల బిజేంద్రా రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని

**సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి.**

ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.2024 మే 13 జరిగే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టాలమ్మ ఆలయ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, గంగుల విజయ సింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యర్రం నర్సిరెడ్డి, సర్పంచ్ కోనేటి దేవదానం,మాజీ మండల ఉపాధ్యక్షుడు శాగం తిరుపతిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శాగం కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కర్ రెడ్డి,



రమణారెడ్డి, సంఘ మోహన్, రమణయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757